క్లుప్తంగా

నేడు మెగా ఇన్సూరెన్స్ మేళా

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడుతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం పోస్టాఫీసుల్లో ఈ నెల 21(బుధవారం) తపాలా శాఖ ఆధ్వర్యంలో మెగా మేళా నిర్వహిస్తున్నట్లు ఖమ్మం నార్త్ సబ్ డివిజన్ పోస్టర్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు. రూ.399కే రూ.10లక్షల బీమా సౌకర్యంతో పాటు పలు సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ఆయా పోస్టాఫీస్ పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఒక్కరోజు క్యాంపు సందర్భంగా ఉదయం 8 గంటల కల్లా పోస్టాఫీసుల్లో పోస్టల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఖమ్మంగాంధీచౌక్: నగరంలో చెట్ల కొమ్మలు నరికివేత కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ త్రీటౌన్ ఏఈ బి.శావుర్యా తెలిపారు. సహకారనగర్ 11కేవీ, ప్రభుత్వ ఆస్పత్రి 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని సహకారనగర్, గట్టయ్య సెంటర్, వీడీవోస్ కాలనీ, ద్వారకానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు వాహనాల వేలం

ఖమ్మంక్రైం: వివిధ ఎక్సైజ్ కేసుల్లో జప్తు చేసిన మోటార్ సైకిళ్లను ఈనెల 22వ తేదీన ఖమ్మంలోని ఎక్సైజ్ స్టేషన్-1లో వేలం వేయనున్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న వీడీఓస్ కాలనీలోని కార్యాలయంలో ఉదయం 11గంటలకు వేలంలో పాల్గొనాలని సూచించారు.

నియామకం



చంద్రబాబును సత్కరిస్తున్న రామారావు

ఖమ్మంలీగల్: తెలుగు దేశం పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది గొల్లపూడి రామారావు రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నుంచి మంగళవారం ఉత్తర్వులు అందుకున్నారు. ఈమేరకు చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన రామారావు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అలాగే, గొల్లపూడికి పలువురు అభినందనలు తెలిపారు.

టీషర్ట్‌లు ఆవిష్కరణ..

ఖమ్మం స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలో ఈ నెల 22న ఒలింపిక్ డే సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల, భవిష్య మెడికల్ కళాశాల, గెలాక్సీల సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న 300 రన్ టీషర్ట్‌లను కలెక్టర్ వీ.పీ. గౌతమ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సతీష్, కోచ్ కైలాష్, టీ.టీ. కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో పండ్లు పంపిణీ

ఖమ్మంఅర్బన్: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం నగరంలోని పేద వృద్ధులకు, శ్రీ సత్యసాయి ఆశ్రమంలోని వారికి టీడీపీ ఖమ్మం నగర కోఆర్డినేటర్ వద్దే విజయ్ ఆధ్వర్యాన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగళ్ళ మురళి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నం జేమ్స్, పార్లమెంట్ నాయకులు గుత్త సీతయ్య, నగర నాయకులు గుండెపిన్ని నాగేశ్వరావు, వాడపల్లి భిక్షపతి, దొండపునేని వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థినుల ఎంపిక

ఖమ్మం సహకారనగర్: స్టాఫ్ స్టాండర్స్ సొల్యూషన్స్ హైదరాబాద్ ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో తమ విద్యార్థులు 10మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, సుభాష్ చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంథం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆర్జేసీ డిగ్రీ కళాశాల బీకాం విభాగంలో యూనివర్సిటీ ర్యాంక్ సాధించిన కె.మానసను చైర్మన్ కృష్ణ అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అలవాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలి

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం చేతి వృత్తిదారులకు అందించే రూ.లక్ష ఆర్థిక సాయం పొందేందుకు గడువును వెంటనే పెంచాలని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడువు పెంచకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయి విద్య



రఘునాథపాలెం: కస్తూర్బాలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి, కలెక్టర్ తదితరులు

- అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంసహకారనగర్ /ఖమ్మంఅర్బన్/ రఘునాథపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మన ఊరు-మన బడి'తో పాఠశాలల్లో అన్ని వసతులు సమకూరుతున్నాయని, కార్పొరేట్‌కు దీటుగా పేదలకు నాణ్యమైన విద్యనందించడం తమ బాధ్యత అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవం సందర్భంగా నగరంలోని పలు పాఠశాలల్లో మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పథకం ద్వారా మొత్తం రూ.5.65 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి పువ్వాడ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రఘునాథపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.2.30 కోట్లతో అదనపు తరగతి గదులు, లేబరేటరీ పనులకు కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. కాగా, పాఠశాలకు ఆట స్థలం కోసం రోడ్డు దాటి వెళ్లాల్సి వస్తుందని, పాఠశాలకు సమీపంలో కోళ్ల ఫారమ్‌ల వ్యర్థాలతో ఈగల బెడద తీవ్రంగా ఉందని తగు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పాండురంగాపురంలోని జెడ్పీ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులకు రూ.62.92 లక్షలు, రోటరీనగర్‌లోని జెడ్పీ ప్రాథమిక పాఠశాలలో రూ.72.66 లక్షలు, నయాబజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో రూ.39.32లక్షలు, ఉన్నత పాఠశాలలో రూ.55.61 లక్షలు, ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో రూ.1.05 కోట్లతో నిర్మించిన నూతన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను మంత్రి ప్రారంభించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో వారం రోజుల్లో మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు బాయిల్డ్ ఎగ్ అమలు చేస్తున్న కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. 'మన ఊరు-మన బడి'కి ఎంపికైన పాఠశాలలకు బల్లలు, డిజిటల్ స్మార్ట్‌క్లాస్ పరికరాలు, బోర్డులు, కంప్యూటర్లు, ఫర్నిచర్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆయా పనులను సమర్థంగా నిర్వర్తించిన కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఈఓ సోమశేఖర్ శర్మ, అధికారులు, సిబ్బందిని మంత్రి పువ్వాడ అభినందించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాధికగుప్తా, జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, ఎంపీపీ భూక్యా గౌరి, వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్ గుడిపుడి శారదరామారావు, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ నరసింహారావు, ఎంఈఓ ఎం.శ్రీనివాస్, ఈఈ నాగేశు, డీఈ సుధాకర్‌తో పాటు అజ్మీరా వీరునాయక్, భూక్యా లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పాండురంగాపురం పాఠశాలలో విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి పువ్వాడ

ఘనంగా విద్యా దినోత్సవం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలు మండలాల్లో విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించాక ర్యాలీలు తీశారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు సంస్థల ప్రతినిధులు బహుమతులతో పాటు పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు పంపిణీ చేశారు. విద్య గొప్పతనాన్ని విద్యార్థులకు పలువురు వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



నేలకొండపల్లి: కొత్తకొత్తూరులో విద్యార్థులతో ర్యాలీ తీస్తున్న సర్పంచ్ రాధాకృష్ణ, తదితరులు



కూసుమంచి: ర్యాలీలో పాల్గొన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు



తిరుమలాయపాలెం: కేజీబీవీలో నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎస్ఓ రమాకుమారి



తిరుమలాయపాలెం: జింకలగూడెం పాఠశాలలో బ్యాగులు అందిస్తున్న ఎంపీడీఓ జయరాం

ప్రభుత్వ బడులకు మహర్దశ

కూసుమంచి/ఖమ్మంరూరల్: తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రభుత్వ బడులకు మహర్దశ కలిగిందని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. విద్యా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, మల్లేపల్లి పాఠశాలల్లో మన ఊరు-మన బడి పథకంలో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. అలాగే రూరల్‌మండలంలోని వెంకటగిరి, నాయుడుపేట, మంగళగూడెం ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన విద్యా దినోత్సవంలో పాల్గొని చిన్నారులతో పాఠాలు చదివించి, అక్షరాలు రాయిస్తూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం చిన్నారులతోకలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బెల్లం ఉమ, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీడీఓ అశోక్, చైర్మన్లు నలబోలు చంద్రారెడ్డి, జర్పుల లక్ష్మణ్‌నాయక్, మట్టా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు మాధవి, నాగేశ్వరరావు, ఎంఈఓ బీవీ రామాచారి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్: చిన్నారితో అక్షరాలు రాయిస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

ఎమ్మెల్యేకు వినతి..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మునేరు బ్రిడ్జి పక్కన బఫర్‌జోన్‌లో ఉన్న కొటనారాయణపురం గ్రామ పంచాయతీ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్టీ, బీసీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవా సంఘం వ్యవస్థాపకుడు నారుమళ్ల వెంకన్న మంగళవారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కబ్జా చేసిన విషయంపై ప్రశ్నించిన తనపై కుల దూషణ చేసి, దౌర్జన్యానికి పాల్పడ్డారని పేర్కొని వారిపై కేసు నమోదు చేపించాలని కోరారు.

తహసీల్దార్లకు వినతులు



తిరుమలాయపాలెం: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని, వడ్డీ లేని రుణాలు ముందస్తుగానే ఇవ్వాలని తదితర రైతాంగ సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆయా మండలాల తహసీల్దార్లకు అఖిల భారత ప్రగతిశీల సంఘం ఆధ్వర్యాన వినతి పత్రాలు సమర్పించారు. మంగళవారం రఘునాథపాలెం మండల డిప్యూటీ తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం సమర్పించాక ఏఐపీకేఎస్ జిల్లా కోశాధికారి కేళోత్ లక్ష్మణ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ధరావత్ లక్ష్మణ్ మాట్లాడారు. అలాగే తిరుమలాయపాలెం మండలం తహసీల్దార్ పుల్లయ్యకు వినతి అందించాక ఆ సంఘం అధ్యక్షుడు మండల వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, రబీ సీజన్‌లో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు చెల్లించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులందరికీ పట్టా హక్కులు కల్పించి రైతుబంధు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ శంకర్, ఎడ్లపల్లి నవీన్, మండల కమిటీ నాయకులు కేళోత్ వెంకన్న, భూక్య రమణ, జటోత్ ప్రేమ్‌సింగ్, బిల్లగిరి వెంకటేశ్వర్లు,మీగడ సత్యం పాల్గొన్నారు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం పరిశీలన

నేలకొండపల్లి: మండలంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తహసీల్దార్ దారా ప్రసాద్ మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. మండలంలోని కొత్తకొత్తూరు రెవెన్యూ పరిధి ప్రభుత్వ భూమిని జర్నలిస్టుల ఇంటి నిర్మాణం కోసం కేటాయించాలని నిర్ణయించారు. దాదాపు రెండు ఎకరాల భూమిని లేఔట్ చేసి ఇవ్వనుండగా, సర్వే చేయాలని సర్వేయర్‌ను తహసీల్దార్ ఆదేశించారు. జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు పోలంపల్లి నాగేశ్వరరావు, పీ.వీ.నాగిరెడ్డి, మైశా శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.ఉపేందర్, ఎం.సైదులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో సాంకేతిక శిక్షణ



మాట్లాడుతున్న సంస్థ అధిపతులు

ఖమ్మంరూరల్: మండలంలోని పెద్దతండాలో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యాన విద్యార్థులకు ఫుల్ స్టాక్ అనే అంశంపై ఏర్పాటు చేసిన సాంకేతిక శిక్షణను తెలంగాణ సాంకేతిక నిపుణులు నరేందర్, ప్రశాంత్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పూర్తిస్థాయి ఉత్పత్తులను తయారు చేయడానికి అవసరమైన డేటాబేస్‌లు, సర్వర్లు, సిస్టమ్, ఆర్కిటెక్టింగ్ క్లయింట్ కమ్యూనికేషన్స్‌లో విద్యార్థినులకు కావాల్సిన నైపుణ్యం ఏర్పాడుతుందన్నారు. కళాశాల చైర్మన్ కె. నవీన్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

కామేపల్లి(కారేపల్లి): మండలంలోని ముచ్చర్ల గ్రామంలోని విత్తన దుకాణాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్త ఆధ్వర్యాన విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన ప్యాకెట్లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొని రశీదు పొందాలన్నారు. ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులపై నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు, కామేపల్లి మండల వ్యవసాయశాఖాధికారి బి.తారాదేవి, ముచ్చర్ల వ్యవసాయ విస్తరణాధికారి జి.ఉష, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జే. రామకృష్ణ, ఏఎస్ఐ బి.దీప్లా, హెడ్ కానిస్టేబుల్ కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

నేలకొండపల్లి: మండలంలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ దండా పుల్లయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల నుంచి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ పైపులైన్లు పగిలిపోయి అస్తవ్యస్తంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరినా.. ఎవరూ పట్టించుకోలేదని సర్పంచ్ ఆరోపించారు.ప్రజల సౌకర్యార్థం పంచాయతీ ట్రాక్టర్‌తో పాటు సొంత ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మోటా పురం నుంచి నేలకొండపల్లి వరకు వెళ్లే ప్రధాన లైన్‌కు గ్రామంలోని ట్యాంక్‌కు కనెక్షన్ ఇస్తే తాగునీటి సమస్య తీరుతుందని చెప్పారు. తాగునీటి సరఫరాపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.

బీమా చెక్కు అందజేత

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల అగ్ని ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ వంగూరు పవన్‌కు తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యాన రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. మంగళవారం బాధితుడికి 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు. న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలో గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా బీమా అందించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సీనియర్ డివిజనల్ మేనేజర్ బి.కామేశ్వరరావు, స్వామి, తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరుగు భిక్షం, వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య, త్రీటౌన్ ఇన్‌చార్జ్ అజిత్, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందజేత

ఖమ్మం మామిళ్లగూడెం: నగరపాలక పరిధిలోని 43వ డివిజన్‌లో పనిచేస్తున్న కార్మికులకు సీపీఐ కార్పొరేటర్ బీజీ క్లెమెంట్ ఆధ్వర్యాన మంగళవారం రక్షణ కిట్లు పంపిణీ చేశారు. మేకలబండ పార్కు-1లో ప్రభుత్వం అందజేసిన రక్షణ దుస్తులతో పాటు కార్మికులకు అవసరమైన వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జవాన్ శివాజీ, సీపీఐ నాయకులు సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందాల కేశవదాసు జయంతి వేడుకలు

కూసుమంచి: బహుముఖ ప్రజ్ఞాశాలి, సినీ గేయరచయిత, కవి, గాయకుడు చందాల కేశవదాసు జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని జక్కేపల్లి, నాయకన్‌గూడెంలో ఘనంగా నిర్వహించారు. నాయకన్‌గూడెంలోని కేశవదాసు స్మారక స్తూపం వద్ద పలువురు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. తర్వాత ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చందాల కేశవదాసు సమకాలికులు సుబ్బారావు, మనువళ్లు చందాల కేశవరావు, గంధం శ్రీనివాసరావు, కళాపీఠం అధ్యక్షుడు కొత్తా శంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు నలబోలు మాధవీ, కాసాని సైదులుతో పాటు నలబోలు చంద్రారెడ్డి, కందుల వెంకటనారాయణ, హెచ్ఎం చిరంజీవి నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక చైతన్యం..



మాట్లాడుతున్న సీపీ విష్ణు ఎస్.వారియర్

ఖమ్మంక్రైం: విద్యతోనే సామాజిక చైతన్యం కలుగుతుందని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించాక మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు గానం, నృత్యం, నాటకం, వ్యాసరచన పోటీలతో పాటు తెలంగాణ కవులు, రచయితల పఠన పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ హృదయ్ మెనాన్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్ఐ రవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్'కు దీటుగా విద్య..



డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న కూరాకుల

రఘునాథపాలెం: రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ప్రారంభించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని వీవీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో డిజిటల్ తరగతులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతేకాక ర్యాలీ, రాగి జావా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్, సర్పంచ్ రావేళ్ళ మాధవి, ఎంపీటీసీ యరగర్ల హనుమంతరావు, ఎస్ఎంసీ చైర్మన్ పోతగాని నాగరాజు, హెచ్ఎం డి.శ్రీదేవితో పాటు కాపా ఆదినారాయణ, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన..



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఉమామహేశ్వరరావు

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో అధ్యక్షుడు కొత్తూరు ఉమామహేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ పబ్లికేషన్స్ వారిచే గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అలాగే జిల్లాలో విద్యార్థుల సౌకర్యార్థం 22 పాఠ పట్టణ మందిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.అర్జున్, సిబ్బంది నాగన్న, రవిబాబు, విజయకుమారి, కనకవల్లి, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



విద్యార్థులతో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్పొరేటర్

ఖమ్మంమయూరిసెంటర్: బడి ఈడు పిల్లలంతా బడిలోనే చేర్పిస్తేనే వారి ప్రాథమిక విద్య బంగారు భవిష్యత్‌కు పునాది అవుతుందని 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం అన్నారు. మంగళవారం డివిజన్‌లోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. పిల్లలను పాఠశాలలకు పంపించాలని డివిజన్‌లో ఫ్లెక్సీలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యా దినోత్సవం సందర్భంగా హెచ్ఎం మధుసూదన్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్‌పర్సన్ రజియా, మాజీ ఎక్స్‌అఫిషియో సభ్యుడు ఉమాకర్, ఉపాధ్యాయులు మల్లేశ్వరి, పద్మావతి, బండి మోహన్‌రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మతాలకు సీపీఎం వ్యతిరేకం కాదు..

నేలకొండపల్లి: సీపీఎం మతోన్మాదానికి మాత్రమే వ్యతిరేకమని, మతాలకు కాదని ఆ పార్టీ జిల్లా నాయకుడు పిట్టల రవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మండ్రాజుపల్లిలో రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో జరుగుతున్న ఉన్మాద రాజకీయాలను ప్రక్షాళన చేయాలన్నారు. పేదలకు సాయం చేసే కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. పేదల అజెండాను విస్మరించి సొంత అజెండాలను అమలు చేస్తున్నారని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వాలపై పోరాడేందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి, ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, సిరికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దారి దున్నాడని ఫిర్యాదు

రఘునాథపాలెం: ఏళ్లుగా ఉన్న బండ్లబాట దారిని తమ పక్క పొలం రైతు దున్ని ఇబ్బంది పెడుతున్నాడని మండలంలోని కోయచలకకు చెందిన రైతు అమరం పరమయ్య పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన పోలీసులు, రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. దారిని సదరు రైతు పొలంలో కలుపుకున్నందున న్యాయం చేయాలని పరమయ్య కోరారు.

'ఉపాధి' కూలీల పట్ల నిర్లక్ష్యం తగదు

తిరుమలాయపాలెం: మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని బీఎస్పీ పాలేరు ఇన్‌చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని సుబ్లేడు గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957